క్లుప్తంగా

నేడు పరిగిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

పరిగి: మండల కేంద్రంలోని సచివాలయం -1లో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి గురువారం తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.

మడకశిర రూరల్: ఆమిదాలగొంది -1 గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కవిత తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరవుతారన్నారు.

రొళ్ల: స్థానిక సచివాలయం-1 ఆవరణలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరగనుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరవుతారన్నారు.

స్వచ్ఛ, పర్యావరణ దీపావళిపై ర్యాలీ



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, అధికారులు

లేపాక్షి: సంస్కృతి మంత్రాలయం, భారతీయ పురాతత్వ సర్వేక్షణ, అమరావతి మండలం ఆధ్వర్యంలో స్వచ్ఛ దీవాళి శుభ దీవాళి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక నంది విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ వీరభద్రస్వామి ఆలయం వరకు కొనసాగింది. పురావస్తు శాఖ ఎంటీఎస్ కే.మహేష్ మాట్లాడుతూ దీపావళిని పర్యావరణ హితంగా నిర్వహించుకోవాలన్నారు. అనంతరం స్వచ్ఛ దీపావళిపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప దీక్ష మాలధారణ



మాలధారణ చేసిన అయ్యప్పలు

మడకశిరరూరల్: పట్టణంలోని స్వయంభునేశ్వర అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం స్వామి వారికి వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గురు స్వాములు కరియన్నస్వామి, రామచంద్రస్వాములు భక్తులకు అయ్యప్ప దీక్ష మాలధారణ చేయించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న ఆర్.వెంకటరెడ్డి

గోరంట్ల: కరావులపల్లి గ్రామంలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన కరావులీశ్వర ఆలయ నిర్మాణానికి మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.వెంకటరెడ్డి రూ.లక్షా50వేల విరాళాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని గురువారం ఆలయ కమిటీ సభ్యులు రేపటి రామచంద్రారెడ్డి, చింతా కృష్ణారెడ్డి, మేకల రంగప్ప,బద్దిలి శ్రీనివాసులు, హరి, ఈశ్వరరెడ్డికి అందజేశారు.

నేడు గ్రామ సచివాలయాల భవనాలు ప్రారంభం

రొద్దం: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 1,2,3 గ్రామ సచివాయాలను ఎమ్మెల్యే శంకరనారాయణ శుక్రవారం ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, ఎంపీపీ చంద్రశేఖర్ గురువారం తెలిపారు. ఉదయం సచివాలయాల ప్రారంభం అనంతరం వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీపీ వివరించారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

లేపాక్షి: సి.వెంకటాపురంలో వాల్మీకి మహర్షి జయంతిని గురువారం వైభవంగా నిర్వహించారు. మహిళలు జ్యోతులతో ఊరేగింపుగా వెళ్లి వాల్మీకి చిత్రపటానికి పూజలు చేశారు. సర్పంచ్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

రొద్దం: బీదానిపల్లిలో వాల్మీకి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, వాల్మీకి సంఘం నాయకులు రామకృష్ణ, గోపాల్ పాల్గొన్నారు.

గుడికట్టు ఉత్సవాలను విజయవంతం చేయండి

గోరంట్ల: అనంతపురం జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల19న నిర్వహిస్తున్న గుడికట్టు సంబరాలను విజయవంతం చేయాలని రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షుడు బోరంపల్లి ఆంజినేయులు, ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్యలు పేర్కొన్నారు. గురువారం మండల కురబ సంఘం నాయకులతో సమావేశమయ్యారు. గుడికట్టు సంబరాలు విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం ఉత్సవాల పోస్టర్లను విడుదలచేశారు.

రాష్ట్రాభివృద్ధికి మళ్లీ జగనే రావాలి



గోరంట్ల-1 సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ



మడకశిరలో సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి



సంక్షేమ పథకాల లబ్ధిపై బోర్డును ప్రదర్శిస్తున్న హిందూపురం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరామిరెడ్డి

- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు శంకరనారాయణ, తిప్పేస్వామి

గోరంట్ల: రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సర్పంచ్ సరోజబాయి, జెడ్పీటీసీ పాలేజయరాంనాయక్, ప్రజాప్రతినిధులతో కలసి గురువారం గోరంట్ల-1వ సచివాలయ వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాలుగు సంవత్సరాల ఐదు నెలల కాలంలో అన్ని వర్గాల పేదలకు సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. జగనన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99.5 శాతం అమలు చేశారన్నారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మకమైన సంస్కరణలకు బాటలు వేశారన్నారు. ఆర్‌బీకేలు ఏర్పాటు చేసి రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించి వ్యవసాయాన్ని పండుగలా చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి పాలనను ప్రజల ముంగిటికి తీసుకెళ్లారన్నారు. జగనన్న అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లీ జగనన్న సీఎంగా ఎన్నిక కావాల్సిన ఆవశ్యకతను వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. టీడీపీ హయాంలో చంద్రబాబు మోసపూరిత హామీలను, అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలసి గుమ్మయ్యగారిపల్లి క్రాస్‌కు చేరుకొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి సంబంధించిన బుక్‌లెట్లను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ ధనుంజయరెడ్డి, గోరంట్ల ఉపసర్పంచ్ రాజారెడ్డి, ఎంపీడీఓ రఘునాథగుప్త, మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆర్.వెంకటరెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, గృహసారథులు పాల్గొన్నారు.



హిందూపురంలో హాజరైన వార్డు ప్రజలు

మడకశిర: మరో సారి సీఎం వైఎస్ జగన్‌కు ప్రజలు దీవెనలు అందించాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి కోరారు. 'ఏపీకి జగనే సీఎం ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని వడ్రపాళ్యం వార్డు సచివాలయ పరిధిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురువేసి ప్రారంభించారు. తొలుత నాయకులతో కలిసి సంక్షేమ పథకాల లబ్ధి ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. నవరత్నాల పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ వైద్య సేవలను ప్రజల ముంగిటికే తీసుకెళ్లామన్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌కు దీటుగా సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. టీడీపీ, జనసేన పార్టీలు ఎన్నికుట్రలు పన్నిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఏపీకి జగనే సీఎం ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని చేపట్టి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్మన్లు రామచంద్రారెడ్డి, వెంకటలక్ష్మమ్మ, కౌన్సిలర్ పార్వతమ్మ, పట్టణ జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్సర్, చిన్నపరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: రాష్ట్ర పాలనలో సమూలంగా మార్పులు తెచ్చి సచివాలయ వ్యవస్థ ద్వారా అన్ని రకాల ప్రభుత్వ పథకాలు, సేవలను లబ్ధిదారుల ముంగిటికే తెచ్చి రాష్ట్రాన్ని పురోగాభివృద్ధిలో నడిపించిన సీఎం వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరామిరెడ్డి అన్నారు. 4వ వార్డు కౌన్సిలర్ రీహానా దాదు అధ్యక్షతన ఆర్టీసీకాలనీ–2లో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. దేశంలోనే తొలిసారిగా సచివాలయ వ్యవస్థ,గ్రామ, వార్డు వలంటరీ విధానాన్ని అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు.

వార్డులో పథకాల వెల్లువ

4వ వార్డులోనే అమ్మ ఒడి కింద రూ.2.16కోట్లు పైబడి తల్లుల ఖాతాల్లో జమ చేశామన్నారు. 483 మంది పింఛన్‌దారులకు నాలుగున్నర సంవత్సరాల్లో రూ.4.28కోట్లు పంపిణీ చేశామన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా 279మందికి రూ.కోటీ70 లక్షల పైచిలుకు అందిందన్నారు. వైఎస్సార్ ఆసరా ద్వారా 116మంది రూ.7.33కోట్ల మేర లబ్ధి పొందారని ఉదహరించారు. ఒక్క 4వ వార్డులోనే మొత్తం రూ.20 కోట్ల వరకు లబ్ధి జరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న జగనన్న మళ్లీ సీఎంగా ఎన్నిక కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కమిషనర్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్లు శివ, దాదు, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ మారుతిరెడ్డి, కన్వీనర్లు శివశంకర్‌రెడ్డి, నౌషాద్, వైఎస్సార్‌సీపీ పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సిపిసి సాధిక్, కౌన్సిలర్లు ఎస్‌ఏ శివ, ఆసీఫ్‌వుల్లా, షాజియా, పార్వతి, ఆయూబ్, మల్లికార్జున, రామచంద్ర, జయప్ప, మణి, నాగేంద్రబాబు, రెహనా, రోషన్‌అలి, నాగేంద్రమ్మ, పరుశురాం, రాధమ్మ, వార్డు ఇన్‌చార్జిలు నాగరాజు, కవిత,చాంద్‌బాషా, ఫరూక్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎమ్మెల్యే శంకరనారాయణతో కలిసి జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

గోరంట్ల: ఇళ్ల స్థలాల పంపిణీ నిర్ణయంతో జర్నలిస్టుల చిరకాల కోరికను నెరవేర్చిన సీఎం జగనన్నకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు మండల జర్నలిస్టులు గురువారం పట్టణంలో ఎమ్మెల్యే శంకరనారాయణ సమక్షంలో జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయించడం చరిత్రాత్మకమని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. జర్నలిస్టులు మస్తాన్, గోవిదంరెడ్డి, లక్ష్మీనారాయణ, మోహన్, వెంకటశివ,గంగాధర్, ఇబ్రహిం, మహేష్, కిష్టప్ప పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

లేపాక్షి: ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వెంకటరత్నమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ నరసింహనాయుడు గురువారం తెలిపారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే

పెనుకొండ రూరల్: మునిమడుగు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త అర్జునప్ప అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకరనారాయణ ఆ గ్రామానికి వెళ్లి అర్జునప్ప భౌతికకాయానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

వరిపంట పరిశీలన

రొద్దం: కలిపి గ్రామ పంచాయతీ బూదిపల్లి గ్రామంలో వర్షానికి నేలకొరిగిన వరిపంటను వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం అధికారులతో కలసి పరిశీలించారు. కలిపి గ్రామ పంచాయతీ పరిధిలో 350 ఎకరాల్లో వరిపంట నష్టం జరిగినందని, నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపి రైతులకు న్యాయం చేయాలని నాయకులు కోరారు. ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు జె. మారుతిరెడ్డి, జిల్లా సేవాదళ్ నాయకులు రాజారెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి సంక్షేమ పథకాల బోర్డుల ప్రదర్శన

అగళి: సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డుల ప్రదర్శన కార్యక్రమాన్ని మండలంలో ఈనెల 10నుంచి 23 వరకు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఎంపీడీఓ రవిప్రసాద్, ఈఓఆర్డీ పద్మావతి గురువారం తెలిపారు. 10న అగళి సచివాలయం ఆవరణ, 17న హెచ్‌డీ హళ్లి, 21న ఇనగలూరు, 23న ఇరిగేపల్లి సచివాలయ ఆవరణలో బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

దాడికి యత్నించారని టీచర్ల ఫిర్యాదు

రొద్దం: తమపై దాడికి యత్నిస్తున్నారని తాడంగిపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన ఇద్దరు టీచర్లు వరలక్ష్మి, సరస్వతిలు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు సంబంధించిన స్థల విషయంలో అదే గ్రామానికి చెందిన లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు తమతో గొడవపడి దాడికి యత్నించినట్లు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ వలీబాషా విచారణ చేపట్టారు.

ఘనంగా ఉర్దూ భాష దినోత్సవం

హిందూపురం టౌన్: స్థానిక ఎస్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉర్దూ భాషాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉర్దూ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రగతి మాట్లాడుతూ ఉర్దూ భాషాభివృద్ధికి మహమ్మద్ ఇక్బాల్ చేసిన కృషిని వివరించారు. మహమ్మద్ రఫీక్, సిద్ధిక్ సైఫ్ పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సమన్వయంతో పని చేయండి

- ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురం: అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ డిసెంబర్ నెలాఖరుకు అమరాపురం చెరువును కృష్ణా జలాలతో నింపుతామన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి రోడ్డు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి మడకశిరకు కృష్ణాజలాలు తెచ్చేందుకు సీఎం జగనన్నతో చర్చించి రూ. 214.8 కోట్లు నిధులు మంజూరు చేయించానన్నారు. త్వరలోనే సీఎం చేతుల మీదుగా భూమి పూజ చేయించి పనులు ప్రారంభిస్తామన్నారు. మండల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆలయాల నిర్మాణానికి టీటీడీ నుంచి నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. తర్వాత అధికారులు తమ శాఖల పనితీరును వివరించారు. 2022కు సంబంధించి పంటల బీమా, వాతావరణ బీమా సొమ్ము రూ.5.6 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయాధికారి మంజునాథ తెలిపారు. కె.శివరం, హాలుకూరు-1 గ్రామ సచివాలయాల పరిధిలోని ఆర్బీకేలో రాగి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. సభ్యులు నారాయణ, హనుమంతరాయ, కెంచప్ప, రసూల్‌బాషాలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఎంపీడీఓ మునిస్వామి, ఎంఈఓలు రాఘవయ్య, వెంకటరమణనాయక్, వైస్ ఎంపీపీ క్రిష్ణమూర్తి, కోఆప్షన్ సభ్యుడు రసూల్‌బాషా, సింగిల్‌విండో అధ్యక్షుడు చిక్కన్న, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ వీరక్యాతరాయ్య పాల్గొన్నారు.

రాగి ధాన్యం సేకరణపై దృష్టి పెట్టండి

పెనుకొండ: రైతుల వద్ద నుంచి రాగిధాన్యం సేకరణపై దృష్టి సారించాలని సబ్‌కలెక్టర్ కార్తీక్ పేర్కొన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో వ్యవసాయ శాఖ డివిజన్ స్థాయి అధికారులు, రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో సమావేశమై రాగి ధాన్యం సేకరణపై అవగాహన కల్పించారు. మద్దతు ధరతో రాగిని కొనుగోలు చేయాలని సూచించారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

పెనుకొండ: స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సోమందేపల్లి మండలం చాలకూరు గ్రామానికి చెందిన శ్రావణి అనే విద్యార్థిని గురువారం ఆత్మహత్యకు యత్నించింది. కళాశాలనుంచి మధ్యాహ్నం ఇంటికి వస్తూ వాస్మాయిల్ సేవించబోగా తోటి విద్యార్థినులు సీసాను లాక్కున్నారు. ఆమెను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. కుటుంబ సమస్యలతో ఈఘటనకు పాల్పడినట్లు ఎస్‌ఐ రాజేష్ తెలిపారు.

నోళంబుల రణస్థలమే నేటి చోళేమర్రి



శాసనాన్ని పరిశీలిస్తున్న మైనాస్వామి

పెనుకొండ: నోళంబుల రణస్థలమే రొద్దం మండలంలోని నేటి చోళేమర్రి గ్రామమని, నేటికి అనేక ఆనవాళ్లు ఉన్నాయని ప్రముఖ చరిత్రకారుడు మైనాస్వామి పేర్కొన్నారు. పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మడకశిర సమీపంలోని హెంజేరు (హేమావతి)ను రాజధానిగా చేసుకొని పాలించిన నోళంబ పల్లవులు, చిక్కబళాపురం వద్ద ఉన్న నంది కేంద్రంగా పాలన సాగిస్తున్న బాణరాజుల మధ్య జరిగిన ఘోర యుద్ధ ప్రదేశాన్ని నేడు చోళమరిగా గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. నేటి చోళమరి గ్రామాన్ని నాడు సోరెమడి గ్రామంగా పిలిచేవారన్నారు. నోళంబ పల్లవులసంస్కృతి తదితర అంశాలపై చేస్తున్న పరిశోధనలో భాగంగా గురువారం చోళమరి, రొద్దం ప్రాంతాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు

ఆటో నగర్ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఇంద్రజ, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, ఆటోనగర్ యూనియన్‌కు అధ్యక్షుడు అంజాద్

హిందూపురం: ఆటోనగర్ యూనియన్‌కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన అంజాద్ ప్రమాణ స్వీకరణ కార్యక్రమం గురువారం రాత్రి పట్టణంలో ఘనంగా జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ హాజరై మాట్లాడారు. తొలుత ముస్లిం మత పెద్దలు, ముతవల్లీలతో కలిసి దువా ప్రార్థనలు చేశారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలోనే ఆటోనగర్ అభివృద్ధి జరిగిందన్నారు. మంచినీరు, మురుగు కాలువలు, రోడ్లు, విద్యుత్ సదుపాయాలు ఏర్పాటవుతున్నాయన్నారు. ఆటో నగర్ అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన అంజాద్ మాట్లాడుతూ ఆటోనగర్ ప్రాంత అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తానని చెప్పారు. కౌన్సిలర్లు ముస్తక్, ఆయుబ్, రోషన్, హబిబ్, ఆటోనగర్ యూనియన్ ఉపాధ్యక్షులు సూరి, కార్యదర్శి నూర్, హాఫిజ్, సతీష్, సమివుల్లా, మాజీ ముతవల్లి తల్హాఖాన్, ఖలీం, ముక్తియార్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే జగనన్న ధ్యేయం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం: ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసి కార్పొరేట్‌స్థాయి వైద్యాన్ని ప్రజల ముంగిటికే తీసుకొచ్చిందని మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని 18వవార్డు ఇందిరానగర్ అర్బన్ క్లినిక్ సెంటర్ వద్ద కమిషనర్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు కవిత అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగనన్న సాకారం చేశారన్నారు. సంక్షేమ పథకాల అమలు చేయడంతోపాటు ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు వార్డు, గ్రామ స్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయిస్తున్నారన్నారు. అనంతరం వైద్యులు కిరణ్మయి, నరేంద్ర, అబ్దుల్ సలాంలు 186 మందికి వైద్య పరీక్షలు చేశారు. దీర్ఘకాలిక రోగాలు ఉన్న ఏడుమందిని గుర్తించి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించేందుకు రెఫర్ చేశారు. కౌన్సిలర్లు నాగమణి, మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ సిపిసి సాదిక్, వార్డు ఇన్‌చార్జిలు మల్లికా, నాగరాజు, చందూ, సచివాలయ కన్వీనర్లు మారుతి,సాదిక్ పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన

మడకశిర రూరల్: వాల్మీకి సేవా సంఘం ఆధ్వర్యంలో హరేసముద్రం గ్రామంలో గురువారం వాల్మీకుల ఆరాధ్యదైవం వాల్మీకి మహర్షి విగ్రహప్రతిష్ఠాపన గురువారం ఘనంగా జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబిక లక్ష్మీనారాయణ, నాయకులు మోహన్‌కుమార్, హెచ్‌ఆర్‌పాళ్యం సత్యనారాయణ, సురంగాల నాగరాజు, సర్పంచ్ కరియన్న, రొళ్ల జెడ్పీటీసీ ఆనంతరాజు పాల్గొని స్వామివారి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. రొళ్ల జెడ్పీటీసీ మాట్లాడుతూ వాల్మీకుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం విగ్రహదాత సురంగాల నాగరాజును సన్మానించారు. అనంతరం అన్నదానం చేశారు.



వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం



మాట్లాడుతున్న జడ్జి శంకరరావు



మాట్లాడుతున్న జడ్జి రాజ్యలక్ష్మి



మాట్లాడుతున్న జడ్జి అశోక్‌కుమార్

పెనుకొండ: పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో గురువారం జాతీయ లోక్ అదాలత్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శంకరరావు మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసులు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. కక్షిదారులకు సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందన్నారు. న్యాయమూర్తి ముజిబ్ పసల సయ్యద్, ఏజీపీ భాస్కరరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, న్యాయవాదులు శివశర్మ, రమాపావని, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం అర్బన్: స్థానిక కోర్టు ఆవరణలో గురువారం జాతీయ న్యాయ విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కక్షిదారులు లోక్ అదాలత్‌ను ఆశ్రయించి రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవాలన్నారు. దీంతో సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. ఏపీపీ సుహాసిని, ఏజీపీ శ్రీనివాసరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, న్యాయవాదులు నాగేశ్వరరావు, గుండాచారి, కళావతి, రామిరెడ్డి, సిద్ధూ, కృష్ణమూర్తి, శారద, హేమావతి పాల్గొన్నారు.

మడకశిర: సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ చట్టాలు, న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కోర్టులో జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సమాజంలో ఎవరికైనా ఎలాంటి అన్యాయం జరిగినా నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ బాధితుల పక్షాన నిలబడుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. న్యాయవాదులు గోపి, గోపాల్‌రావు, విజయభాస్కర్, హనుమంతరాయుడు, నాగరాజు, దివాకర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
హిందూపురం డివిజన్
9912220723, 9705346587
9010200238, 9912220726